## స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలి

• అదనపు ఎస్పీ నాగేంద్రుడు



సాయుధ బలగాలతో ఫ్లాగ్ మార్చ్‌లో పాల్గొన్న అదనపు ఎస్పీ నాగేంద్రుడు

మాగనూర్, అక్టోబర్ 29: ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలని అదనపు ఎస్పీ నాగేంద్రుడు అన్నారు. ఆదివారం మాగనూర్ మండల కేంద్రంతో పాటు వడ్వాట్ గ్రామంలో పోలీసులు, కేంద్ర సాయుధ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు , ప్రజల్లో ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించేందుకు ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్నామన్నారు. ప్రజలు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ధైర్యంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఎన్నికల సమయంలో కేంద్ర బలగాలు కీలకపాత్ర పోషిస్తాయని, పోలింగ్ కేంద్రాల్లో వీరు జిల్లా పోలీసులతో కలిసి విధులు నిర్వహిస్తారనితెలిపారు. కార్యక్రమంలో ఎస్సై మల్లేశ్, కేంద్ర సాయుధ బలగాలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## చెక్‌పోస్టుల వద్ద ముమ్మర తనిఖీలు



ఊట్కూరు చెక్‌పోస్టు వద్ద వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసులు

ఊట్కూర్, అక్టోబర్ 29: మండలంలోని ఊట్కూర్, సంస్థాపూర్ బార్డర్ చెక్‌పోస్టుల వద్ద ఎస్సై గోకరి ఆధ్వర్యంలో ఆదివారం పోలీసులు ముమ్మర తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో పక్క రాష్ట్రాల నుంచి తెలంగాణకు అక్రమంగా మద్యం, నగదు సరఫరాకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎన్నికల నిబంధనలను ప్రతి ఒక్కరూ పాటించాలన్నారు. మండలంలో పోలీస్, ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చెక్‌పోస్టుల వద్ద అప్రమత్తంగా ఉండాలని పోలీసులను ఆదేశించారు. కార్యక్రమంలో సీఆర్ఫ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

**కృష్ణలో..**

కృష్ణ, అక్టోబర్ 29 : మండలంలోని గుడెబల్లూర్‌లో తెలంగాణ– కర్ణాటక సరిహద్దు చెక్‌పోస్టు వద్ద ఆదివారం పోలీస్, ఎక్సైజ్‌శాఖ ఆధ్వర్యంలో ముమ్మరంగా తనిఖీలు నిర్వహించినట్లు ఎస్సై విజయ్‌భాస్కర్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రతి వాహనాన్ని క్షుణంగా తనిఖీ చేసినట్లు తెలిపారు. అదేవిధంగా కృష్ణ పోలీస్ స్టేషన్ పరిధిలో స్టాస్టిక్స్ సర్వైలెన్స్ టీం(ఎస్ఎస్‌టీ), ఎక్సైజ్ అధికారులతో కలిసి బార్డర్ చెక్ పోస్టుల వద్ద ప్రత్యేక తనిఖీలు చేస్తున్నట్లు తెలిపారు.

# ప్రతి గడపకూ సంక్షేమ పథకాలు

• ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి



ఊట్కూర్‌లో కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

ఊట్కూర్, అక్టోబర్ 29: ప్రతి గడపకు సంక్షేమ పథకాలను అందించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందని ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని తిప్రాస్‌పల్లిలో నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. పుట్టబోయే బిడ్డ మొదలుకొని పండు ముసలి వరకు సంక్షేమ పథకాలను అందించిన చరిత్ర ప్రపంచంలో ఎక్కడా లేదన్నారు. సంక్షేమ పథకాలు, నియోజకవర్గ అభివృద్ధిని ప్రజలకు వివరించి అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓట్లేయించి తన విజయానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ అశోక్‌కుమార్‌గౌడ్, సర్పంచుల సంఘం జిల్లా గౌరవాధ్యక్షుడు సూర్యప్రకాశ్‌రెడ్డి, సర్పంచ్ సుమంగళ, నాయకులు సుధాకర్‌రెడ్డి, నర్సింహాగౌడ్, సురేశ్, అక్కాప్పరెడ్డి, విజయసింహారెడ్డి పాల్గొన్నారు.

**సంక్షేమ పథకాలే విజయానికి సోపానాలు**

నర్వ, అక్టోబర్ 29: బీఆర్ఎస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలే మన విజయానికి సోపానాలని ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని పెద్దకడ్మూర్‌లో నిర్వహించిన బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథార్టీ చైర్మన్ ఆంజనేయగౌడ్‌తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని సంక్షేమ పథకాలు తెలంగాణలో ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేస్తున్నారన్నారు. ప్రతి ఇంటికీ బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి గురించి వివరించాలని సూచించారు. ప్రతి కార్యకర్త ఓ సైనికుడిలా పని చేసి వచ్చే ఎన్నికల్లో పార్టీ హ్యాట్రిక్ సాధించేలా కృషి చేయాలని సూచించారు.

**బీఆర్ఎస్‌లో చేరిక**

పెద్దకడ్మూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్, టీడీపీకి చెందిన నాయకులు పెద్దమాసన్న, కాశీం, కాశీరాం, వెంకటయ్య, వెంకటేశ్ మాదిగ, నారాయణ, శ్రీనుతో పాటు మరో 22 మంది నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జి ఆంజనేయ గౌడ్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు.

**నామినేషన్ కోసం రూ.10వేలు అందజేత**

మక్తల్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డికి నామినేషన్ ఖర్చుల కోసం కుమార్‌లింగంపల్లి సర్పంచ్ అరవింద్‌రెడ్డి రూ. 10వేలు అందజేశారు. ఆదివారం పెద్దకడ్మూర్‌లో నిర్వహించిన కార్యకర్తల సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జి ఆంజనేయగౌడ్‌కు నగదు అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహేశ్వర్‌రెడ్డి, ఎంపీపీ జయరాం శెట్టి, జెడ్పీటీసీ జ్యోతికిరణ్ ప్రకాశ్ రెడ్డి, వైస్ ఎంపీపీ వీణావతీశంకర్ , నర్వ సింగిల్ విండో చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ ఎం లక్ష్మణ్ రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు మండ్ల చిన్నయ్య, సర్పంచులు, ఉప సర్పంచ్‌లు ఎంపీటీసీలు , పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌కు ఓటేస్తే కరెంటు కష్టాలు తప్పవు



ఆత్మకూర్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఆత్మకూరు, అక్టోబర్ 29: కాంగ్రెస్‌కు ఓటేస్తే మళ్లీ కరెంటు కష్టాలొస్తాయని, తెలంగాణ అభివృద్ధి బీఆర్ఎస్ పార్టీకే సాధ్యమని ఎంపీపీ బంగారు శ్రీనివాసులు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రవికుమార్‌యాదవ్ అన్నారు. ఆదివారం ఆత్మకూరు పట్టణంతో పాటు వివిధ గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సమైక్య పాలనలో అరిగోసపడ్డ రైతులు స్వరాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేస్తున్న రైతుబంధు, 24 గంటల విద్యుత్ సరఫరా, పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర అందిస్తుండడంతో వ్యవసాయాన్ని పండుగలా చేసుకుంటున్నారన్నారు. వారెంటీ లేని కాంగ్రెసోళ్ల గ్యారెంటీలను నమ్మితే వ్యవసాయానికి మూడు గంటల కరెంటు ఇస్తారని, రైతుబంధు ఆపేస్తారని అన్నారు. రైతుల సంక్షేమాన్ని ఓర్వలేని కాంగ్రెస్ పార్టీని తెలంగాణ నుంచి తరిమికొట్టాలన్నారు. ఈసారి అధికారంలోకి రాగానే పేదలకు కేసీఆర్ బీమా, రైతుబంధు పెంపు, రూ. 400లకే సిలిండర్ తదితర పథకాలు పేదలకు భరోసా కల్పిస్తాయన్నారు. బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని, కారు గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే చిట్టెం రాం మోహన్‌రెడ్డిని మరోసారి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కోటేశ్వర్, పీఏసీఎస్ అధ్యక్షుడు గాడి కృష్ణమూర్తి, లక్ష్మీకాంత్‌రెడ్డి, నాయకులు విష్ణువర్ధన్‌రెడి, బీసన్న, మణివర్ధన్‌రెడ్డి, జానకిరాములు, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## నేడు బీఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశం

మక్తల్‌టౌన్,అక్టోబర్29: మక్తల్ మండల బీఆర్ఎస్ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశాన్ని పట్టణంలోని వెంకటేశ్వర ఫంక్షన్‌హాల్‌లో నిర్వహిం చనున్నట్లు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి ఆదివారం ప్రకటనలో పేర్కొన్నారు. మధ్యాహ్నం 2గంటలకు నిర్వహించే సమావేశానికి ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి, తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ మక్తల్ ఎన్నికల ఇన్‌చార్జి ఆంజనేయులుగౌడ్, రైతు బంధు సమితి సభ్యులు చిట్టెం సుచరితారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరైతారనన్నారు. కావున ఎంపీపీ, జెడ్పీటీసీ, కౌన్సిలర్లు, సింగిల్ విండో డైరెక్టర్లు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, పార్టీ గ్రామ అధ్యక్షులు, నాయకులు, కార్యక్తులు అధిక సంఖ్యలో పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.

**అమరచింతలో..**

అమరచింత, అక్టోబర్ 29: మండల కేంద్రంలోని హెచ్ పీ పెట్రోల్ బాంక్ సమీపంలో సోమవారం బీఆర్ఎస్ మండల విస్తృత స్థాయి సమావేశం నిర్వహిస్తున్నట్లు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రమేశ్, పట్టణాధ్యక్షుడు నర్సింహులుగౌడ్ ఆదివారం ప్రకటనలో తెలిపారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి, రాష్ట్ర క్రీడా సంస్థల చైర్మన్ ఆంజనేయులుగౌడ్, రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షురాలు చిట్టెం సుచరితరెడ్డి హాజరవుతారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ మండల ప్రజాప్రతినిధులు, మండల, గ్రామాల నాయకులు, బీఆర్ఎస్వీ, కార్మిక విభాగం నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## అక్రమంగా మట్టి తరలిస్తే చర్యలు

మాగనూర్, అక్టోబర్ 29: మండల కేంద్రంలో అక్రమంగా మట్టి తరలిస్తున్న 7 ట్రాక్టర్లు, రెండు జేసీబీలను పట్టుకున్నట్లు ఎస్సై మల్లేశ్ తెలిపారు. తాసీల్దార్ సతీశ్, ఆర్ఐ శ్రీశైలం కథనం మేరకు మండల కేంద్రంలోని సామాన్ చెరువులో ఐదు రోజులుగా ఎలాంటి అనుమతులు లేకుండా మట్టి తరలిస్తున్న విషయం తెలుసుకొని ఘటనా స్థలానికి చేరుకొని ఎస్సై, వీఆర్ఏ సహాయంతో వాటిని పట్టుకొని పోలీస్‌స్టేషన్‌లో అప్పగించినట్లు తెలిపారు. అక్రమంగా ఇసుక, మొరం మట్టి తరలిస్తే కఠిన చర్యలతో పాటు వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు.

## కార్తీక దీపోత్సవం ప్రారంభం

మక్తల్‌టౌన్, అక్టోబర్ 29: పట్టణంలోని బ్రాహ్మణవాడిలో వెలసిన వేంకటేశ్వరస్వామి ఆలయంలో కార్తీక దీపోత్సవ కార్యక్రమం ప్రారంభమైనట్లు ఆలయ అర్చకులు మక్తల్ పురోహితులు శ్యాంసుందర్‌జోషి తెలిపారు. ఆదివారం ఆయన ఆలయ ప్రాంగణంలో విలేకరులతో మాట్లాడుతూ ఆదివారం నుంచి వచ్చేనె 28వరకు ప్రతిరోజు సాయంత్రం 7గంటల నుంచి 7:30గంటల వరకు దీపోత్సవ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్తీక మాసంలో కార్తీక దీపోత్సవం నిర్వహించడ వల్ల ఎంతో పుణ్యం చేకూరుతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ దీపారాధన కార్యక్రమంలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలన్నారు. కార్యక్రమంలో ఆచార్యులు రాఘవేంద్రాచార్య, పురోహితులు వంశీజోషి, వెకటేశాచారి, గోవిందరావు, సురేందర్, డీవి చారీ, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



దీపోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు

## ఉపాధి పనుల తనిఖీకి సహకరించాలి

ఊట్కూర్, అక్టోబర్ 29: మండలంలో సోమవారం నుంచి వచ్చే నెల 13 వరకు ఉపాధి పనుల తనిఖీ నిర్వహిస్తున్నట్లు సమాచార హక్కు చట్టం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు నర్సింహులు తెలిపారు. ఆదివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లా డుతూ గ్రామాల్లో ఉపాధి పథకం ద్వారా చేపట్టిన పనుల తనిఖీకి సంబంధించి ఎంపీడీవో రమేష్‌కుమార్ అనుమతితో పంచాయతీ కార్యదర్శులకు తేదీల వారిగా ముందస్తు సమాచారం అందించినట్లు తెలిపారు. ఉపాధి పనుల తనిఖీకి కార్యదర్శులు సహకరించాలని ఆయన కోరారు. ఇదేక్రమంలో కూలీలకు ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తేవాలని, కూలీల తరపున రాష్ట్ర కమిషన్‌కు ఫిర్యాదు చేస్తానని తెలిపారు.